సింగిల్ పేజీ కథ

# కిటికీ

సూరేపల్లి విజయ

సాయంత్రం ఇంటికి రాగానే ఎంత



వద్దనుకున్నా కిటికీ తలుపులు తీసి ఎదురింటి వరండాలోని ఆ దంపతులను చూస్తాను!

గత ఐదు సంవత్సరాలుగా అలా చూడటం నాకలవాటైంది.

కానీ ఇప్పుడు కిటికీ తలుపు తెరిచి, ఏది చూడాలన్నా మనసులో ఏదో బాధ!

ఎదురింటతను చక్రాల కుర్చీలో కూర్చుని సాయంత్రం కాగానే అటూ ఇటూ తిరుగుతూ భార్యకోసం ఆశగా ఎదురు చూసేవాడు.

ఉదయం వెళ్ళి, అలసటతో ఇంటికి తిరిగి వచ్చిన ఆమె, భర్తను చూడగానే చిరునవ్వుతో ఆయన నుదుట ముద్దుపెట్టి, లోపలికెళ్ళి కాఫీ తీసుకుని వచ్చి, సరసన కూర్చుని ఆఫీసు కబుర్లు చెప్తూ నవ్వుతూ అతణ్ణీ నవ్విస్తూ ఉండేది.

ఆ దృశ్యం చూడటానికి నా రెండు కళ్ళూ చాలేవి కావు.

ఆమెకు మరో ప్రపంచంతో పనిలేనట్టు అన్నీ తనే అయి తల్లిలా అన్నం తినిపిస్తూ, స్నేహితు రాలిలా కబుర్లు చెప్పేది.

ఉదయం టాటాచెప్పి వదల్లేక వదల్లేక వెళ్తోన్న ఆమెను, కనుమరుగయ్యే వరకూ చూస్తూ ఉండేవాడు.

వేరే రాష్ట్రంలో ఆరు నెలలు ట్రయినింగ్ పూర్తి చేసుకుని వచ్చిన నాకు... ఆమె హఠాత్తుగా హార్ట్ఎటాక్‌తో పోయిందనీ అతడు మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడనీ శ్రీమతి చెప్పిన వార్త విని నమ్మలేకపోయాను.

ఆ రోజు సాయంత్రం అలవాటు ప్రకారం నేను కిటికిలోంచి బయటకు చూశాను.

అతడికి కాస్త దూరంలో... ఏదో నవల చదువుకుంటూ... మరో ఆవిడ.

ఏదో చేదు మాత్ర మింగినట్లనిపించి కిటికీ తలుపు మూసేశాను!

* *

## జైన్ టివిలో సెక్స్ సినిమాల జోరు

ఈ మధ్య జైన్ టీవీలో సెక్స్ సినిమాలు విరివిగా వేస్తున్నారు. రోజుకు నాలుగు గంటల అధ్యాత్మిక కార్యక్రమాలు చూపే ఈ చానెల్‌ను ప్రజారంజకంగా మలిచేందుకే ఈ సినిమాలను చూపిస్తున్నామంటున్నారు. సదరు చానెల్ టివి ఛైర్మన్ జెకె జైన్ తాము 'నిర్మాణ ఉత్పత్తి దారులైన కామసూత్ర' కంపెనీకికూడా ప్రచారం చేయగలమన్నామని ఆయన అన్నారు. పార్లమెంటు సభ్యుడు, బిజెపికి చెందిన వాడైన జైన్ ఖజురాహో కోణార్క్ దేవాలయాలపై ఎప్పటినుండో బూతు బొమ్మలు ఉండగాలేనిది, బూతు సినిమాలు చూపిస్తే తప్పా అని ప్రశ్నిస్తున్నారు.